# పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడుగా దాసరి రమేష్.



ఖానాపురం జూన్06(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షుడిగా దాసరి రమేష్ ఏకగ్రీవంగా సంఘ%శీ% సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా దాసరి రమేష్, ఉపాధ్యక్షుడు ఊరటి అనిల్, కార్యవర్గ సభ్యులు గులాం నబీ,నెల్లూరి మనోహర్, గులాం మహ్మద్, ఇస్మాయిల్, ఉప్పు రాజు, కనకచారి, సిరిపోతుల విక్రమ్, బోడ దేవా,గండ్రాతి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఎన్నికల అధికారులు నాగుల్ మీరా, గుంటి అశోక్ తోపాటు నర్సంపేట సమితిలోని సంఘాల అధ్యక్షులు,గణకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుని ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి.



ఖానాపురం జూన్06(వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ నరసింహనాయక్ నూతన ఇంటి గృహప్రవేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నాయకులు కోరే రాములు వల్లే రవి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును పరిశీలించిన కలెక్టర్



నిజాంసాగర్, జూన్ 06 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ అన్నారు. ఆయన శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు ను సందర్శించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన పలువురు రైతులు ప్రజలతో ఆయన మాట్లాడి వారికి ఈ సమావేశం నిర్వహించడానికి గల ఉద్దేశాన్ని తెలియజేశారు. రైతులు ప్రజలు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాప మహోత్సవం....

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూన్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లె నర్సయ్య కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి సందిరెడ్డి అనంతరెడ్డి రహీం డాక్టర్ సురేష్ నాగులపల్లి జైరెడ్డి లింగంపల్లి రాజారెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్ పడాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్ తగిలి బర్రె మృతి



జన్నారం, జూన్ 6(వుదయం విలేకరి) కరెంటు షాక్ తగిలి బర్రె మృతి చెందడంతో భారీగా ఆర్థిక నష్టం జరిగిందంటూ మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మి అనే మహిళా రైతుకు చెందిన బర్రె గురువారం రోజున రాత్రి కొత్తపేట శివారులో మేతకు వెళ్ళగా అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లు తగలడంతో బర్రె అక్కడికక్కడే మృతి చెందింది. బర్రె మృతి చెందడంతో సుమారు 80 వేల రూపాయల నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలంటూ లక్ష్మి వేడుకుంది.

# సోమారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అవకతవకలపై విచారణ చేపట్టాలని...

**ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవికి వినతి పత్రం ఇచ్చిన.... సోమారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు.....**





పర్వతగిరి, జూన్06(వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరి పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేసారు. కార్యక్రమం అనంతరం మండల పరిధిలోని సోమవారం గ్రామానికి చెందిన పలువురు ఇందిరమ్మ ఇళ్లలో జరిగినా అవకతవకల గురించి, అసలైన లబ్ధిదారులకు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీలోని సభ్యులకు తెలియకుండా కమిషన్లు తీసుకొని వేరే వాళ్లకు ఇవ్వడం ఇందిరమ్మ ఇండ్లు పంపకం చేయడం సరైన పద్ధతి కాదని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవికి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించినారు. వారిలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యుడు వంగాల రవీందర్, నాళ్ళం శివ,కోలా రమేష్,రాపాక అన్వేష్,చల్లా శేఖర్,వంగాల భరత్, రజిత తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల జూన్ 06 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం వీరాపూర్ ధావన్ పల్లి మల్లాపూర్ మండలం సాతారం గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సందర్శించారు రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ రాయికల్ మండలం వీరా పూర్ ధావన్ పల్లి మల్లాపూర్ మండలం సాతారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ శ్రీనివాస్ రాయికల్ తహసిల్దార్ నాగార్జున మల్లాపూర్ తహసిల్దార్ రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



జన్నారం, జూన్ 6(వుదయం విలేకరి) అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై జి.అనూష తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం స్థానిక బస్టాండ్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కిష్టాపూర్ గ్రామానికి చెందిన గుంపుల శ్రీనివాస్ కు చెందిన ట్రాక్టర్ (%టూ19రూ%4299,ట్రాలీ :%టూ19రూ%4300) లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ ను పట్టుకోని సీజ్ చేయగా, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అనూష మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలించడం నేరమని ఎవరైనా అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మునిసిపల్ స్టాఫ్ కు హెల్త్ చెకప్ క్యాంప్



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం కార్యాలయం నందు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మునిసిపల్ కమిషనర్ సి ఎచ్. సైదులు మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తో కలిసి హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ప్రతీ శుక్రవారం నాడు మునిసిపల్ కార్యాలయం నందు మునిసిపల్ శానిటేషన్, వాటర్ సప్లయ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ సిబ్బందికి, అధికారులందరికి బీపీ,షుగర్ తదితర టెస్టులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా ఇదివరకే బీపీ కానీ షుగర్ కానీ ఉన్నవారికి మందులు ఇవ్వడంతో పాటు ల్యాబ్ టెస్ట్ కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సంప్రదించాలని సూచించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్షన్న, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాసులు, ఓబులేష్,ఏ ఎన్ యం. లు, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సును సందర్శించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సు కార్యక్రమంలో భాగంగా అలంపూర్ తాలూకా అయిజ మండలం ఉత్తనూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
ధరణి ద్వారా ఎన్నో కష్టాలు పడుతున్న రైతులను భూభారతి ద్వారా వారి కష్టాలు తీరబోతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిందనూరు మాజీ సర్పంచ్ నరసింహులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈడుగోనిపల్లి బడేసాబ్, రవీందర్, అధికారులు డిటి ఉదయ్ కుమార్, ఆర్ఐ భరత్, అయిజ మండల సర్వేయర్ అనూష, తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన ఆహారము అందించాలి.!

**– ఇన్చార్జి డిఈఓ మధుసూదన్**



హనుమకొండ, జూన్ 06(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లాస్థాయిలో కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన ఆహారం పదార్థాలను వండి వడ్డించాలని అన్నారు.
నిర్దేశించిన 50పి ప్రకారము ఆహార పదార్థాలను వండాలని కేజీబీవి, టిఆర్ఐజిఎస్, యుఆర్ఎస్ గర్ల్స్ హాస్టల్ నందు పని చేసే వంట సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం కేజీబీవి హనుమకొండ నందు నిర్వహించారు ఇందులో 67 మంది వంట సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ ఇన్చార్జి డిఈవో మధుసూదన్ హాజరై మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో మెనులో మారిన వంటకాలు నేర్చుకుని అమలు చేయాలని అన్నారు. సరైన పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఈసిఓ సునీత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డిఆర్పి సునీత ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు వెనువెంటనే పరిష్కరించాలి...

**అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**



జగిత్యాల జూన్ 06 (వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు శుక్రవారం మల్యాల మండలం మానాల గ్రామంలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలన్నారు తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలన్నారు జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు మానాల గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను అడిషనల్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు ప్రజలకు అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు రెవెన్యూ సదస్సులో హెల్ప్డెస్క్ రిజిస్టర్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిటింగ్ పత్రాలు అందజేత..

**పేదవారి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**
**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జూన్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇంట్లో అందజేస్తామన్నాడు పేదవారి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ పార్టీయేనని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్ట లేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందన్నారు పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుతోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ డైరెక్టర్ బొల్లె నర్సయ్య మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ రహీం డాక్టర్ సురేష్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి సంధి రెడ్డి అనంతరెడ్డి లింగంపల్లి రాజారెడ్డి నాగులపల్లి జైరెడ్డి సత్యం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ అమృతకాలం సేవా...



కోరుట్ల జూన్ 06 (వుదయం ప్రతినిధి) సుపరిపాలన పేదల సంక్షేమానికి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు జిల్లా అధ్యక్షుల వారి సూచన ప్రకారం భారతీయ జనతా పార్టీ కథ పూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ నంద్యాల వెంకటేష్ హాజరై నరేంద్ర మోడీ పాలన జరిగిన విధానం సాధించిన విజయాలను వివరించి రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడి కార్యక్రమం సరళిని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి కాసోజు ప్రతాప్ తెడ్డు మహేష్ మామిడిపెల్లి ప్రవీణ్ శ్రీకర్ నవీన్ రాజేష్ కమలాకర్ మహేష్ వినోద్ శాంతారాం శ్రీకాంత్ గణేష్ సాయి రెడ్డి రాజారెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి ప్రజలకు మీడియానే వారధి



జన్నారం, జూన్ 6(వుదయం విలేకరి) ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేది మీడియా అని ఎస్సైలు గొల్లపెల్లి. అనూష,గుండేటి రాజా వర్ధన్ లు అన్నారు.జన్నారం కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై జి.అనూష,అలాగే ఇంతకాలం ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన ఎస్సై రాజ వర్ధన్ లను శుక్రవారం రోజున స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, సమాజంలోని నిజ నిజాలను, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసేది మీడియానేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంబడి మల్లేశం, కాంతయ్య, సత్యం, శీల చంద్రశేఖర్, శ్రీనివాస్, గోనె సత్యం, నరసయ్య, శివరామకృష్ణ, కస్తూరి సతీష్, జాడి వెంకట్, సుధీర్, ప్రశాంత్, రమేష్, అజ్మత్ ఖాన్,తిరుపతి, మహేష్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



ఖానాపురం జూన్ 6 (వుదయం ప్రతినిధి) మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు నరేష్ తమ్ముని వివాహరిసెప్షన్ కు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులు గుగులోతు దేవేందర్ యమున దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండి కుమార్, ఉపాధ్యక్షుడు గుగులోతు వెంకన్న, నాయకులు మండవ ప్రసాదరావు, కోరే రాములు, కందుల సాంబయ్య, మంద జోసప్, నరసింహ, ప్రవీణ్, బద్రు, సమీర్, మహేష్, భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి.



ఖానాపురం జూన్ 6 వుదయం ప్రతినిధి. మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన మక్క పెద్ద వెంకన్న తల్లి మక్క ఎల్లమ్మ(85) మృతి చెందగా మృతదేహాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్, నాయకులు లోకసాని రజనీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్, నాయకులు నార్లపురం పాపయ్య, ఎర్ర కళ్యాణి, ఖలీల్, అచ్చ దయాకర్, కొంకిస విఘ్నేష్, జూలూరి మనీష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ హాల్ట్ ను సందర్శించిన బిజేపి నాయకులు



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం తక్కశిల గ్రామంలో నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో అభివృద్ధి విజయాలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పిడుగు వెంకటేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి విశేషంగా వృద్ధి చెందిందని, బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక, సామాజిక, సాంకేతిక విభాగాలు రెట్టింపు స్థాయిలో దూసుకెళ్తూ, దేశ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, వీటికి సంబంధించిన పథకాల గురించి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తెలిజేయాలని మండల నాయకులకు సూచించారు. అన్ని బూతుల్లో ప్రధాన కూడళ్ళలో చర్చలు, రచ్చబండల దగ్గర పథకాలపై అవగాహన కల్పించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జోగులాంబ రైల్వే హాల్ట్ ని సందర్శించి వారు మాట్లాడుతూ దేశం లో రైల్వే శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది అని రైల్వే డబ్లింగ్, విద్యుతీకరణ, వందేభారత్,నూతన రైల్వే మార్గాలు, దేశం లో ఉన్న రైల్వేస్టేషన్స్ ఆధునికరణ, ఉదాహరణకు మనరాష్ట్రలోఉన్న సికింద్రాబాద్, చర్లపల్లి లాంటి స్టేషన్స్ అంతర్జాతీయ విమానాశ్రయం దిటుగా ఆధునికరణ అయినది అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాజ్ గోపాల్, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ శర్మ, ఉపేందర్, గోపి, సుంకన్న, రాజేశ్వర్ రెడ్డి, చందు, రాఘవేంద్ర, సూరి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట పాఠశాలల పున ప్రారంభంపై సమీక్ష సమావేశం.

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల జూన్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా విద్యాశాఖ 2025 26 విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందుగానే జిల్లా వ్యాప్తంగా బడిబాట పాఠశాలను పున ప్రారంభంపై శుక్రవారం వివిధ శాఖల జిల్లా అధికారులకు మండల విద్యాధికారులకు కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలల సన్నద్ధతపై బడిబాటలో అమలు చేయవలసిన చర్యలను వివరిస్తూ అన్ని గ్రామాలలో పాఠశాలలను ఇప్పటినుంచే పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాలల్లో మౌలిక వసతులు తరగతి గదులు త్రాగునీటి సమస్య టాయిలెట్ శుభ్రత వంట గదుల శుభ్రత వంట సరుకుల నాణ్యత లాంటి చర్యలు తీసుకోవాలని కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా మెయింటైన్ చేసేలా చూడాలని బడిబాటలో తప్పనిసరిగా ప్రతి టీచర్ డోర్ టు డోర్ సర్వే చేసినప్పుడు అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎంఈఓ లు మానిటరింగ్ చేసినప్పుడే బడిబాట విజయవంతం అవుతుందని అందుకు ప్రతి శాఖ వారు సహకారం అందించాలని తప్పనిసరిగా ఐదేళ్లు నిండినటువంటి విద్యార్థులను ప్రభుత్వ బడిలోనే చేరేలా తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని ఆర్బిఎస్కే టీం ప్రతి స్కూల్లో ఎండిఎం నిర్వహించే కార్మికులకు హెల్త్ చెకప్ చేయాలని సూచించారు ప్రత్యేక అవసరాలు గల సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నట్లయితే వారికి డిఆర్డిఓ సహకారంతో సంబంధిత సర్టిఫికెట్లు ఇప్పించి రాబోయే ఎస్ఎస్సి లో అందరు పాస్ అయ్యే విధంగా చూడాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జిల్లా విద్యాధికారి వివిధ శాఖల జిల్లా అధికారులు మండల విద్యాధికారులు జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కరెంటు షాక్ తో రైతు మృతి



ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని చర్లపల్లి గ్రామంలో కరెంటు షాక్ తో రైతు మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి 41 సంవత్సరాలు వ్యవసాయ పొలంలో మోటర్ కేబుల్ వైర్ తెగడంతో తీసేందుకు వెళ్లాడు షార్ట్ సర్క్యూట్ కు గురయ్యాడు అతడు అక్కడికక్కడే మృతి చెందాడు ధన్వాడ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు సూచించారుగ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.

కోరుట్ల జూన్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్జల ఏకాదశి సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం సకాలంలో వర్షాలు కురిసి జల భూకంపాది ప్రళయ నివారణ అర్థం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం పలధానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల తహసిల్దార్ ఆలయ చైర్మన్ ధర్మకర్తల మండలి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ వివిధ గ్రామాల సర్పంచులు గ్రామస్తులు భక్తులు ఈవో ఎం విక్రమ్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సమావేశం

బెల్లంపల్లి, జూన్6 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం పూర్తి స్థాయి కమిటీ ఎంపిక కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు మంచిర్యాల 100 ఫీట్ల రోడ్డు లో ఉన్న లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు మంచిర్యాల కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సుదమల్ల హరికృష్ణ తెలిపారు.జిల్లా లోని అన్ని మండలాల నుండి మాస్టర్ లు, కోచ్ లు పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు

# గిరిజనుల దశాబ్దాల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి, జూన్6 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం రేచిని పంచాయతీలోని బలాన్పూర్ గ్రామానికి బిటి రోడ్ సౌకర్యం కల్పించిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్ర పటానికి గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ళపెల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రేచిని గ్రామ పంచాయతీలోని బలాన్పూర్ గ్రామానికి బిటి రోడ్ సౌకర్యం కల్పించడం ద్వారా గిరిజనుల దశాబ్దాల కల ఎమ్మెల్యే వినోద్ నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. గత పాలకుల అసమర్ధతతో వెనుకబడిన గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ఎమ్మెల్యే వినోద్ దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రమేష్, శ్రీకాంత్, నగేష్, వెంకగౌడ్, మధు, శ్రీనివాస్, వేమునూరి కృష్ణ, పోశం, మనోజ్, అంజి, శ్రీధర్, శివ , అశోక్ , కళ్యాణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# లాయర్ ప్రవేశ పరీక్ష రాసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



జూన్ 7 అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి) అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ న్యాయ రంగంపై ఉన్న ఆసక్తితో శుక్రవారం రోజు హైదరాబాద్ లో లాయర్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు ప్రజలకు న్యాయం అందించాలన్న ధ్యేయంతో ఆయన ఈ పరీక్ష రాశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ విద్య నాకు చిన్ననాటి నుంచీ ఇష్టం అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు న్యాయపరంగా సహాయం చేయాలన్న ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు ఎమ్మెల్యేగా ప్రజల అభివృద్ధికికోసం పని చేయడమే కాకుండా న్యాయ రంగంలోకి ప్రవేశించి మరింత సేవ చేయాలన్న అభిలాషతో ఈ పరీక్ష రాసినట్టు తెలిపారు సాధారణ ప్రజలకు అండగా నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు న్యాయ విద్య ద్వారా మరింత అవగాహన పెంచుకుని ప్రజలకు మంచి చేయాలన్న మంచి ఆలోచనతో ఆయన ముందుకు వెళ్తుండటం యువతకు ప్రేరణగా నిలుస్తుంది ప్రజా ప్రతినిధిగా ఉన్నత విలువలతో మార్గదర్శకుడిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిలుస్తున్నారు

# మాటూరుపేటలో రేషన్ బియ్యం పట్టివేత



మధిర జూన్ 6 (వుదయం ప్రతినిధి) మాటూరు పేట లో వివిధ ప్రాంతాల నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను మధిర రూరల్ పోలీస్ అరెస్టు చేశారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం మాటూరు పేట గ్రామ సమీపంలో దెందుకూరు రోడ్ లో కోళ్ల ఫామ్ షెడ్ లో నిల్వ ఉంచిన సుమారు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం: దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ



మధిర జూన్ 6 (వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణులతో కలిసి పాల్గొన్న వెంకటకృష్ణ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద వర్గాలకు గ్రామీణ ప్రజలకు అండగా ఉంటుందన్నారు.దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం పూర్తయిన అనంతరం సమస్యలపై గ్రామ ప్రజల నుంచి ఇండ్లు,పెన్షన్,సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి తదితర సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారని స్వీకరించిన అర్జీల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దెందుకూరు గ్రామ కార్యదర్శి ఊట్ల రాంబాబు,అయితం ప్రసాదరావు,వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సిరుల కురిపిస్తున్న ఆయిల్ ఫామ్ సాగు

## తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి





జూన్ 6 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఆనాడు మహానుభావుడు అన్న నందమూరి తారకరామారావు నాటిన ఆయిల్ ఫామ్ మొక్క మహావృక్షమై.ఎన్ని తుఫాన్ లు వచ్చినా ఎంతమంది నరికినా మళ్ళీ మళ్ళీ లేచి నిలబడి తెలుగువారి ఇంట సిరుల.వర్షం కురిపిస్తున్న ఆయిల్ ఫామ్ తెలుగువారి ఇళ్లలో వంటల కు రుచి చూపిస్తూ ఈరోజు.రైతులు తలెత్తుకు తిరిగే విధంగా తెలుగు రాష్ట్రాల రైతులు నిలబడ్డారంటే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తుండటం వలన నాడు అన్న నందమూరి తారక రామారావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.పెదవేగి మండలం సీతాపురం గ్రామ%శీ% లో ఉండవల్లి ఇంద్రా రావు అనే రైతు పొలంలో మొట్టమొదటి ఆయిల్ ఫామ్ మొక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు అన్న నందమూరి తారకరామారావు నాటిన మొక్క మహా వృక్షమై దినదనాభివృద్ధి చెందుతుంది రైతులకు లాభాలు అందిస్తున్న ఆయిల్ ఫామ్ పంటను నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ పంటపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు పట్టాదారు పాసుబుక్కులు, లేకపోయినా సాదా కాయతాల మీద మొక్కలు మరియు డ్రిప్పు పరికరాలు ఎరువులు సబ్సిడీ పై అందే విధంగా కృషి చేస్తున్నారని, అలాంటి ఆయిల్ పంటను కొంతమంది కావాలని పక్కదారి పట్టిస్తున్నారని ఈరోజు రైతులు ఉన్నత స్థాయిలో ఉన్నారు అంటే అది ఆయిల్ ఫామ్ పంట వలనే అని గిరిజన రైతులు సైతం ఆయిల్ ఫామ్ సాగు వల్ల అది లాభాలు పొందుతున్నారని రైతు అధ్యక్షుడు గడ్డిపాటి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం

జయశంకర్ భూపాలపల్లి జూన్06(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో శుక్రవారం మహాదేవపూర్ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఇండియా ఆయిల్ సెల్స్ మెన్ ఆకాశ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో రాష్ట్రంలో నాణ్యతతో కూడిన కల్తీ లేని పెట్రోల్ వినియోగదారులకు అందిస్తుందని అన్నారు.ఈ నూతన పెట్రోల్ బ్యాంక్ ను సూరారం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ప్రొపరేటర్ తడకల కిరణ్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోట రాజబాబు,మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అంకారి ప్రకాష్,సూరారం మాజీ ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మీ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చల్ల రమేష్ రెడ్డి,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని తల్లి మృతి.

## శ్రద్ధాంజలి ఘటించిన సొసైటీ పర్సన్ ఇంచార్జి చైర్మన్ గుగులోతు.



ఖానాపురం జూన్ 6 (వుదయం ప్రతినిధి) మండలంలోని మంగళారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మక్కా వేంకన్న తల్లి మక్కా ఎల్లమ్మ(85) మృతి చెందగా మృతదేహాన్ని సొసైటీ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సొసైటీ పర్సన్ మెంబర్ భూషబోయిన రాజు, నాయకులు భూక్యా వెంకన్న, దెబ్బేట ఉపేందర్, మేకల శ్రీను, బోల్లు మురళీ, గొంది నరసయ్య, మక్కా వీరభద్రం, మక్కా రాములు, దూడయ్య , మేకల కేశవులు, తోట హరిప్రసాద్, మాలోత్ లింగయ్యనాయక్, రామ్మూర్తి, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ కేంద్రం పరిశీలన...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






జగిత్యాల జూన్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని ఈ వీఎం గోడౌన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేశారు ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు శుక్రవారం ఈవీఎం గోడౌన్ సందర్శించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఎలక్షన్ సుపరెండెంట్ వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ బండ శంకర్ బీజేపీ సత్యనారాయణ బిఎస్పీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విక్షిత్ భారత్ అంటే అభివృద్ధి చెందిన భారతదేశం



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రం భారతీయ జనతాపార్టీ కార్యాలయం లో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విక్షిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని అన్నారు. విక్షిత్ భారత్' అంటే 'అభివృద్ధి చెందిన భారతదేశం 2047లో 100వ స్వాతంత్ర్య వార్షికోత్సవం నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని సాధించాలనేది ప్రభుత్వ దార్శనికత. ఈ దార్శనికత నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది: యువ (యువత), గరీబ్ (పేద), మహిళా (మహిళలు) మరియు అన్నదాత (రైతులు) అని తెలిపారు. 2047 నాటికి అందరు పౌరులకు సమ్మిళిత ఆర్థిక భాగస్వామ్యం ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం విక్షిత్ భారత్ ప్రాథమిక లక్ష్యం. కేవలం రెండు దశాబ్దాల్లోనే భారతదేశ ఆర్థిక వ్యవస్థను 30 ట్రిలియన్లకు తీసుకెళ్లడం దీని లక్ష్యం. మౌలిక సదుపాయాలను ఏకీకృతం చేయడం, సామాజిక సంక్షేమ పథకాలను విస్తరించడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు జీవన సౌలభ్యం మరియు వ్యాపార సౌలభ్యం రెండింటినీ పెంచడం ఈ వ్యూహం అని అన్నారు. అదే సమయంలో, ఆహార భద్రతా పథకాలు 80 కోట్లకు పైగా భారతీయులకు ప్రయోజనం చేకూరుస్తూనే ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్దదైన జన్ ధన్ యోజన, బ్యాంకింగ్ సదుపాయాన్ని కల్పించడం ద్వారా, ఆర్థిక సాధికారతను నిర్ధారించడం ద్వారా కోట్లాది మందికి సాధికారత కల్పించిందని తెలిపారు. ఆకాంక్షలను నెరవేర్చడం, బలహీన వర్గాల హక్కులను రక్షించడం, ప్రత్యేక సహాయ యంత్రాంగాల ద్వారా దివ్యాంగులకు (దివ్యాంగజనులకు) సాధికారత కల్పించడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. మూడు కోట్లకు పైగా గ్రామీణ పేదలకు ప్రాథమిక సౌకర్యాలతో కూడిన సరసమైన గృహాలను అందించడం ద్వారా గిరిజన అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది, ఇది వారి జీవన నాణ్యతను పెంచుతుందని అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డులు వంటి అనేక పథకాలు ఆర్థిక భద్రత మరియు పంట నష్ట ప్రమాదం నుండి రక్షణను నిర్ధారిస్తాయి, దీనివల్ల కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) 2.5 కోట్లకు పైగా ఇళ్లను అందించగా, ఎస్‌బిఎం గ్రామీణ్ దాని రెండవ దశ పెద్ద ఎత్తున మరుగుదొడ్ల నిర్మాణం మరియు మహిళల నేతృత్వంలోని వ్యర్థాల నిర్వహణ ద్వారా పారిశుధ్యాన్ని మెరుగుపరిచాయి. పిఎం-ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్, డిజిటల్ మిషన్ వేలాది ఆరోగ్య కేంద్రాలు, లక్షలాది నమోదిత ఆరోగ్య ఖాతాలతో ప్రజారోగ్య సంరక్షణ, డిజిటల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నాయి. చంద్రయాన్-3 వంటి ప్రయత్నాలు సాధించడంతో, భారతదేశం చంద్రుని దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించింది, భారతదేశం ఖర్చుతో కూడుకున్న అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుడిని అధ్యయనం చేస్తుంది, గగన్యాన్ మిషన్ త్వరలో భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే పనిని చేపట్టనుందిని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి, గిద్దన్న, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, రాజశేఖర్, పరుశురాం, దేశన్న, రాజు, రఘు, బసన్న గౌడ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# అఖిల పక్ష నాయకుల అరెస్టు



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) అక్రమ కేసుల్లో బంధింపడ్డ రైతుల కుటుంబాలను పరామర్శించడానికి గద్వాల నుండి పెద్ద దన్వాడ గ్రామానికి వెళ్తున్న అఖిల పక్ష పార్టీల నాయకులను శుక్రవారం అయిజ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాయిల్ పరిశ్రమ ఏర్పాటును ఆపాలని శాంతియుతంగా పోరాడుతున్న రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వ తీరు అప్రజాస్వామికం అన్నారు. రైతులపై దాడి చేసి వారిని గాయాల పాలు చేసిన పరిశ్రమ యాజమాన్య ప్రైవేటు వ్యక్తులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి అనుకూలమైన సాగు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రశ్నించిన రైతులపై నియంతత్వంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా ప్రజల ఐక్యం కావాలని అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడానికి వెళుతున్న అఖిల పక్ష సామాజిక ప్రజా సంఘాల నాయకులను మార్గ మధ్య లోనే అరెస్టు చేయడం దారుణమన్నారు. తక్షణమే ఇథనాల్ పరిశ్రమ అనుమతిని రద్దు చేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్. పార్టీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, వెంకటస్వామి, రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి గోపాల్ యాదవ్, బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి వినోద్, ఉప్పేర్ నరసింహ, దానయ్య, సుభాన్, తదితరులు పాల్గొన్నారు

# విక్షిత్ భారత్ అంటే అభివృద్ధి చెందిన భారతదేశం

అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రం భారతీయ జనతాపార్టీ కార్యాలయం లో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విక్షిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని అన్నారు. విక్షిత్ భారత్' అంటే 'అభివృద్ధి చెందిన భారతదేశం 2047లో 100వ స్వాతంత్ర్య వార్షికోత్సవం నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని సాధించాలనేది ప్రభుత్వ దార్శనికత. ఈ దార్శనికత నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది: యువ (యువత), గరీబ్ (పేద), మహిళా (మహిళలు) మరియు అన్నదాత (రైతులు) అని తెలిపారు. 2047 నాటికి అందరు పౌరులకు సమ్మిళిత ఆర్థిక భాగస్వామ్యం ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం విక్షిత్ భారత్ ప్రాథమిక లక్ష్యం. కేవలం రెండు దశాబ్దాల్లోనే భారతదేశ ఆర్థిక వ్యవస్థను 30 ట్రిలియన్లకు తీసుకెళ్లడం దీని లక్ష్యం. మౌలిక సదుపాయాలను ఏకీకృతం చేయడం, సామాజిక సంక్షేమ పథకాలను విస్తరించడం, ఆర్థిక వృద్ధిని నడిపించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు జీవన సౌలభ్యం మరియు వ్యాపార సౌలభ్యం రెండింటినీ పెంచడం ఈ వ్యూహం అని అన్నారు. అదే సమయంలో, ఆహార భద్రతా పథకాలు 80 కోట్లకు పైగా భారతీయులకు ప్రయోజనం చేకూరుస్తూనే ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్దదైన జన్ ధన్ యోజన, బ్యాంకింగ్ సదుపాయాన్ని కల్పించడం ద్వారా, ఆర్థిక సాధికారతను నిర్ధారించడం ద్వారా కోట్లాది మందికి సాధికారత కల్పించిందని తెలిపారు. ఆకాంక్షలను నెరవేర్చడం, బలహీన వర్గాల హక్కులను రక్షించడం, ప్రత్యేక సహాయ యంత్రాంగాల ద్వారా దివ్యాంగులకు (దివ్యాంగజనులకు) సాధికారత కల్పించడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. మూడు కోట్లకు పైగా గ్రామీణ పేదలకు ప్రాథమిక సౌకర్యాలతో కూడిన సరసమైన గృహాలను అందించడం ద్వారా గిరిజన అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వబడింది, ఇది వారి జీవన నాణ్యతను పెంచుతుందని అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్, ప్రధాన



మంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ కార్డులు వంటి అనేక పథకాలు ఆర్థిక భద్రత మరియు పంట నష్ట ప్రమాదం నుండి రక్షణను నిర్ధారిస్తాయి, దీనివల్ల కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) 2.5 కోట్లకు పైగా ఇళ్లను అందించగా, ఎస్‌బిఎం గ్రామీణ్ దాని రెండవ దశ పెద్ద ఎత్తున మరుగుదొడ్ల నిర్మాణం మరియు మహిళల నేతృత్వంలోని వ్యర్థాల నిర్వహణ ద్వారా పారిశుధ్యాన్ని మెరుగుపరిచాయి. పిఎం-ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్, డిజిటల్ మిషన్ వేలాది ఆరోగ్య కేంద్రాలు, లక్షలాది నమోదిత ఆరోగ్య ఖాతాలతో ప్రజారోగ్య సంరక్షణ, డిజిటల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నాయి. చంద్రయాన్-3 వంటి ప్రయత్నాలు సాధించడంతో, భారతదేశం చంద్రుని దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించింది, భారతదేశం ఖర్చుతో కూడుకున్న అంతరిక్ష సామర్థ్యాన్ని ప్రదర్శించిందని అన్నారు. ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుడిని అధ్యయనం చేస్తుంది, గగన్యాన్ మిషన్ త్వరలో భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే పనిని చేపట్టనుందిని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి, గిద్దన్న, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, రాజశేఖర్, పరుశురాం, దేశన్న, రాజు, రఘు, బసన్న గౌడ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంకు కృతజ్ఞతలు...

## టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జూన్ 06 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర కేబినెట్ నిర్ణయాల పట్ల తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు శుక్రవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు పెన్షనర్ల డిమాండ్లపై స్పందించిన ముఖ్యమంత్రి రేవెన్యూ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కు త్రి సభ్య కమిటీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు ఉద్యోగులకు పెన్షనర్లకు 2 డిఏ లు ఒకటి తక్షణమే రెండోది 6మాసాల్లో ఇవ్వనుందన్నారు ఇదే కాకుండా ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లుల కోసం ప్రతి నెలా 700 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా క్లియర్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపిందన్నారు ఉద్యోగుల పెన్షనర్ల హెల్త్ స్కీం కోసం ట్రస్టు ను ఏర్పాటు చేయాలనే టీఈ జేఏసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని ఆ మేరకు మెరుగైన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించారన్నారు ఎన్నికల సమయంలో బదిలీ అయిన అధికారులను తిరిగి సొంత జిల్లాలకు బదిలీలకు ఒప్పుకున్నారన్నారు పెన్షనర్ల పెండింగ్ ప్రయోజనాలను ముందస్తుగా వెంటనే చెల్లించాలని ప్రభుత్వం ను కోరారు ఈసమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కే సత్యనారాయణ నారాయణ పబ్బా శివానందం రాజ్ మోహన్ బి రాజేశ్వర్ వి ప్రభాకర్ రావు దేవేందర్ రావు విజయ లక్ష్మి కరుణ తదితరులు పాల్గొన్నారు

# బివి రామారావు ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే రాగమాయి దయానంద్



సత్తుపల్లి జూన్ 6 (వుదయం ప్రతినిధి ) సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు ) సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి.రామారావు కల్లూరు లో ఇటీవలే నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశానికి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులు ముఖ్యయ అతిథులుగా హాజరయ్యారు. బీవీ రామారావు కుటుంబానికి ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే (ఐజేయు ) జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా పాషా త్రిమూర్తులు శ్రీకాంత్ గురువయ్య జిల్లా నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ప్రారంభోత్సవం



జయశంకర్ భూపాలపల్లి జూన్06(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో శుక్రవారం మహాదేవపూర్ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఇండియా ఆయిల్ సెల్స్ మెన్ ఆకాశ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో రాష్ట్రంలో నాణ్యతతో కూడిన కల్తీ లేని పెట్రోల్ వినియోగదారులకు అందిస్తుందని అన్నారు. ఈ నూతన పెట్రోల్ బ్యాంక్ ను సూరారం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ప్రొపరేటర్ తడకల కిరణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోట రాజబాబు, మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అంకారి ప్రకాష్, సూరారం మాజీ ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మీ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చల్ల రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన**
**-గద్వాల జిల్లా జర్నలిస్టులు**




గద్వాల జూన్ 6 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గంలో పచ్చని పోలాలను విధ్వంసం చేస్తూ కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు తిరగబడిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా జనం సాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై కేసు పెట్టడాన్ని బాధ్యతా యుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఐడిఓసి కార్యాలయం లో జోగులాంబ గద్వాల్ జిల్లా జర్నలిస్టులు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లా జర్నలిస్టులు నల్లన్న, మల్లికార్జున్ గౌడ్, ముకుంద రావు, నెమలి కంటి విజయ్, సురేష్, లోకేష్, హరి ప్రసాద్ గౌడ్, తీర్థ చారి, వెంకటేష్ గౌడ్, బలరాం, కాశపోగు జాన్, రాజు, తిరుమలేష్, సుదర్శన్ గౌడ్, శ్రీను, ఆనంద్ తదితరులు విలేకరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క కాటు వలన 6 మందికి తీవ్ర గాయాలు



అలంపూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారంతో దాదాపు 6 మందికి కుక్క కాటు వలన తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పిచ్చికుక్క బాధితులు చాకలి గోపాల్, ఎన్ గోపాల, మోదిన్పి వీరి ముగ్గురిని వడ్డేపల్లి 108 అంబులెన్స్ లో చికిత్స చేశామని ఈఎంటి ఆనంద్ , పైలట్ కృష్ణ వర్మ తెలిపారు.

## నూతన వధూవరులకు 50 కిలోల బియ్యం పంపిణీ.



ఖానాపురం జూన్ 6 (వుదయం ప్రతినిధి) మండలంలోని కొడితిమాటుతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ధరావత్ తేజఅంకి దంపతుల కుమారుడి వివాహానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు లకావత్ ప్రవీణ్ హాజరై నూతన వధూవరులు ధరావత్ వెంకన్నఅనూషలపై అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వధూవరులకు 50 కిలో బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తండావాసులు గూగులోతు కిషన్, గూగులోతు రవి, అగోతు కిషన్, బాలు, వెంకన్న, రాము, బద్రు, బన్స్ లాల్, హరిలాల్, బాలకిషన్, వీరన్న, భూక్య వీరన్న, నరసింహ, నరేష్, రవి, సురేష్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలి పై వెళ్తున్న కార్యదర్శి కి సన్మానం



జన్నారం, జూన్ 6(వుదయం విలేకరి) ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని దేవుని గూడా మాజీ సర్పంచ్ గుర్రం శిరీష గోపాల్ రెడ్డి అన్నారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి బదిలీ అయ్యారు. కాగా శుక్రవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆమెను గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శి చేసిన సేవలను పలువురు గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో గుడి గంట మాయం.

## కమిటీ చైర్మన్ బైరబోయిన ఐలేష్.



ఖానాపురం జూన్ 6 (వుదయం ప్రతినిధి) మండలంలోని రాగంపేట గ్రామంలోని నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలోని గుడి గంట గత రాత్రి మాయమైనట్లు కమిటీ అధ్యక్షుడు బైరబోయిన ఐలేష్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుకుంటూ గ్రామాలలో మరలా దొంగతనాలు మొదలవుతున్నట్లు తెలుపుతూ దొంగలు ఆలయాన్ని టార్గెట్ చేస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.

## పర్వతగిరి మండల కేంద్రంలో ఫర్టిలైజర్, సీడ్స్ షాపును తనిఖీ మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ చేసారు.

పర్వతగిరి, జూన్ 6 ( వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని శుక్రవారం సీడ్స్ ఫర్టిలైజర్ షాపును ఏసిపి మామునూరు ఎన్ వెంకటేష్,, పర్వతగిరి సీఐ బి. రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ కలిసి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాపు పర్మిషన్స్, స్టాక్ బుక్కులు ఇన్వైసులు, రిసిప్టులు చెక్ చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ వీటిని షాప్ లో తప్పనిసరిగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి పెట్టుకోవాలి లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు మామునూరు ఏసిపి ఎన్. వెంకటేష్ హెచ్చరించారు.

## శంభుని గూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట



నత్తువల్లి/ వేంనూర్ జూన్ 6 (వుదయం ప్రతినిధి) వేంనూర్ మండల పరిధిలోని బీరాపల్లి సెక్టర్ శంభునిగూడెం అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రస్న, అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంను శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తనులకు ఆహారం, ఆరోగ్యం త్రాగు నీరు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు నివారణ గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసుకోవడం, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి అంగన్వాడి ఐశ్వర్య టీచర్ రాహీలు ఆశా వర్కర్ పుల్లమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.